కేసీఆర్‌ను కలిసిన ఉద్యమకారుడు

బీఆర్ఎస్ నేత, ఉద్యమ కారుడు పవన్ ముదిరాజ్ శనివారం తన జన్మదినం సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను వ్యవసాయ క్షేత్రంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. – శామీర్‌పేట, ఫిబ్రవరి 15

ఉప్పల్‌లో 2కె రన్

సురక్షిత ఇంటర్నెట్‌డే ప్రాముఖ్యతను పురస్కరించుకుని ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ కళాశాల విద్యార్థులు 2కె రన్ శనివారం నిర్వహించారు. సురక్షితమైన సాధికారిక కలిగిన ఇంటర్నెట్ కమ్యూనిటీని రూపొందించడానికి ఈ అవగాహన రన్ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రతినిధులు, ట్రాఫిక్ పోలీసులు ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ అరుణ్ ప్రకాశ్ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన జీవనశైలి, సురక్షితమైన ఇంటర్నెట్ ఉపయోగించడం అవసరమన్నారు. డైరెక్టర్ జాన్, ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి శనివారం విద్యార్థులకు నగదు, పతకాలను అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పలువు విద్యార్థులు పాల్గొన్నారు. – ఉప్పల్, ఫిబ్రవరి 15

హాస్టల్ విద్యార్థులపై దాడి

మేడ్చల్, ఫిబ్రవరి 15: ఎస్టీ హాస్టల్ విద్యార్థులపై దాడి జరిగిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. ఇంజనీరింగ్ చేస్తూ మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్టీ హాస్టల్‌లో ఉంటున్న నితిన్‌కు, సీనియర్లకు మధ్య భోజనం విషయంలో శుక్రవారం రాత్రి వివాదం తలెత్తింది. సేవాలాల్ జయంతిపై చర్చ జరుగుతున్నందున కొద్దిసేపు ఆగాలని వారు సూచించారు. ఈ విషయమై చిన్న ఘర్షణ జరిగి వాగ్వివాదం జరిగింది. కాగా నితిన్ అర్ధరాత్రి బయట నుంచి 30మందిని హాస్టల్‌కు పిలిపించుకొని, సీనియర్లపై దాడి చేశాడు. ఈ దాడిలో బలవీర్, శ్రీకాంత్, అరుణ్, హరీశ్ తీవ్రంగా గాయపడ్డారు. కాగా, బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్దెమర్రి శివాలయ అభివృద్ధికి టెండర్లు

శామీర్‌పేట, ఫిబ్రవరి 15 : ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయ అభివృద్ధి పనులకు టెండర్లు కోరుతున్నట్లు దేవాలయ చైర్‌పర్సన్ ఆడెపు ఉమామహేశ్వరి, ధర్మకర్తలు బూడిద రవీందర్‌గౌడ్, సామల రాజిరెడ్డి, బురిగళ్ల రమేశ్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి రూ.50 లక్షల మంజూరైన విషయం తెలిపారు. పనులు చేపట్టేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ టెండర్ ప్రకటన జారీ చేసిందన్నారు. ఈనెల 28లోపు టెండర్ ప్రకటన పూర్తి అనంతర శివాలయంలో రాజగోపురం, నీరాలి మండపం,స్వామివారి పుష్కరిణి, పుష్కరఘాట్ అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయన్నారు.

రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన

రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్, అధికారులు

శామీర్‌పేట,ఫిబ్రవరి 15: శామీర్‌పేట మండలం మురహరిపల్లి, జీనోమ్ వ్యాలీ రోడ్డు అనుసంధానంగా అగస్త్య నుంచి ప్రజయ్ వాటర్ ఫ్రంట్, మల్కచెరువు అలుగు మీదుగా లాల్‌గడీ మలక్‌పేట, కాశవాడ వరకు రోడ్డును నిర్మించేందుకు జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు శనివారం స్థలాన్ని పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో క్షేత్ర పర్యటన చేసి, రోడ్డు నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు నిర్మాణానికి కావాల్సిన స్థలాలు, నిర్మాణ సాధ్యాసాధ్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కలెక్టర్ పర్యటన తెలుసుకున్న మురహరిపల్లి గ్రామస్థులు అధికారులను సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజయ్ వాటర్ ఫ్రంట్ తమ కాలనీలోని మిషన్ భగీరథ నీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ వెంట ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, ఆర్ఐ రాఘవ, సర్వేయర్ యాదగిరి ఉన్నారు. మాజీ సర్పంచ్ దార భాస్కర్, మాజీ వార్డు సభ్యులు, వాటర్ ఫ్రంట్ కాలనీవాసులు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న వారిలో ఉన్నారు.

సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ఘనంగా సంత్ సేవా లాల్ మహా రాజ్ జయంతి

చర్లపల్లి : డివిజన్ పరిధిలోని చక్రీపురంలో చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు ధీరావత్ హనుమంత్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహిస్తున్న ప్రతినిధులు

శామీర్‌పేట: సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచులు జామ్ రవి, గోపి నాయక్, వంగ లక్ష్మా రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు బహుసింగ్ నాయక్, నర్సింహులు గౌడ్

పోచారం : మున్సిపాలిటీ నారపల్లిలో సంతు సేవాలాల్ జయంతి వేడుకలు

ఉప్పల్ : చిలకనగర్‌లో సంతు సేవాలాల్ జయంతికి హాజరైన ప్రతినిధులు

ఘట్‌కేసర్ : ఫకీర్ టెక్యా తండాలో పూజలు జరుపుతున్న మహేశ్ గౌడ్, గిరిజనులు

చర్లపల్లి/శామీర్‌పేట/ఘట్‌కేసర్/మేడ్చల్ రూరల్/ఉప్పల్/పోచారం, ఫిబ్రవరి 15:చర్లపల్లి, శామీర్‌పేట, ఘట్‌కేసర్, మేడ్చల్ రూరల్, ఉప్పల్, పోచారం తదితర ప్రాతాల్లో సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశయ సాధనకు అన్ని వర్గాల వారు కృషి చేయాలని ఆయన సేవలను పలువురు కొనియాడారు. అఖిల భారతీయ బంజారా సేవాసంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురంలో సేవాలాల్ మహారాజ్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు ధీరావత్ హనుమంత్ ఆధ్వర్యంలో డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డితో కలిసి గిరిజన ఆరాధ్య దైవం శ్రీసద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా పూజారి దుర్గ మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు.

మేడ్చల్ రూరల్: మండలంలోని రాజ బొల్లారం తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్

చర్లపల్లి : కాప్రా సర్కిల్ పరిధిలోని ఈసీఐఎల్‌లో పాల్గొన్న పరిశ్రమ సీఎండీ అనురాగ్‌కుమార్, అధికారులు మోహన్‌సింగ్, వెంకన్న, ధారాసింగ్, ఈరు తదితరులు

బండారి కుటుంబ సభ్యులకు పరామర్శ

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని పలువురు ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శనివారం సైనిక్ పురి లోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సోదరులు వెంకట్ రెడ్డి, నీలం రెడ్డి కుటుంబ సభ్యులని ఎమ్మెల్సీ, మేడ్చల్ మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. – కాప్రా ఫిబ్రవరి 15

ఉప్పల్ అభివృద్ధికి నిధులివ్వండి : ఎమ్మెల్యే

జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, ఫిబ్రవరి 15: ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రధాన రోడ్లు, ఓపెన్ జిమ్, కమ్యూనిటీ హాల్ కి నిధులు ఇవ్వాలన్నారు. పలు కాలనీలో భూగర్భ డ్రైనేజీలు, కొత్త రోడ్లు నిర్మించాలని కమిషనర్ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన శేఖర్, బనాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన సేవాలాల్ జయంతి కమిటీ ప్రతినిధులు

కాప్రా, ఫిబ్రవరి 15: ఆత్మ గౌరవ పోరాటానికి నిదర్శనం సంత సేవాలాల్ మహారాజ్‌అని మాజీ హోం శాఖ మంత్రి ఎమ్మెల్సీ మహ్మద్ అలీ అన్నారు. సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా సేవాలాల్ జయంతి కమిటీ ప్రతినిధులు శనివారం మాజీ హోంమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సేవాలాల్ ఆదివాసి ఆత్మ గౌరవ జీవనానికి పునాది వేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్రుద్దీన్, బంజారా సంఘం రాష్ట్ర నాయకులు బాలు నాయక్, రైతు సంక్షేమ సేవ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మచ్చ పాండు గౌడ్, బంజారా గిరిజన సంఘం ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదం: భద్రారెడ్డి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న భద్రారెడ్డి తదితరులు

ఘట్ కేసర్, ఫిబ్రవరి 15:క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి దోహదపడుతాయని బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి చామకూర భద్రారెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో మైసమ్మగుట్ట ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రతి ఒక్కరూ క్రీడలో రాణించి గుర్తింపు పొందాలని, క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకటరెడ్డి, బండారి ఆంజనేయులు గౌడ్, బెతాల నర్సింగ్ రావు, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండి.సిరాజ్‌నాయకులు బీరప్ప, నాగరాజ్, మారెప్ప, బంగారయ్య, రఘు, గోవర్ధన్ గౌడ్, అన్నుబాయ్, ఎర్రోళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక నిల్వ.. రూ.10వేల చొప్పున జరిమానా

కాప్రా, ఫిబ్రవరి 15: అక్రమంగా ఇసుకను నిల్వ చేసిన 8 మందికి కాప్రా తహసీల్దార్ సుచరిత ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున జరిమానా విధించి, ఇసుకను విడుదల చేశారు. భద్రాచలం, ఇతర ప్రాంతాల నుంచి ఇసుకను తరలించి చక్రిపురంలో అక్రమంగా ఇసుకను నిల్వ చేసిన వారిపై చర్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి సదరు ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం పోలీసులు కాప్రా మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్/ తహసీల్దార్ సుచరితకు పంపించారు. కేసులను పరిశీలించిన తహసీల్దార్ 8 మందికి రూ.10వేల చొప్పున జరిమానాలు విధించి ఇసుకను విడుదల చేసినట్టు తెలిపారు.

ఎస్ఓటీ పోలీసుల వేధింపులు ఆపాలి

అల్వాల్ పోలీస్‌స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న లారీ అసోసియేషన్ నాయకులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 15 : ఎస్ఓటీ పోలీసుల వేధింపులు ఆపాలని విజయ్ గణపతి లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బలవంత రెడ్డి మాట్లాడుతూ.. లారీలలో ఇసుక తరలిస్తున్న సందర్భంలో వే బిల్లులను తనిఖీ అధికారులకు చూపించిన వారు లారీలను సీజ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక లారీల వే బిల్లు చెల్లించిన్నప్పటికి(SOT)ఎస్ ఓ టీ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక లారీలను కూడా సీజ్‌చేసి వ్యాపారానికి ఆటంకం కలిగిస్తున్నారన్నారు. లారీ వ్యాపారం జరిగే మాదిరిగా పోలీసులు సహకరించాలన్నారు.

నల్సార్‌లో ఎంకేబీ ఆర్బిట్రేషన్ సెంటర్ ప్రారంభం

శామీర్‌పేట, ఫిబ్రవరి15:శామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం శనివారం మిలోన్ కె.బెనర్జీ ఆర్బిట్రేషన్ సెంటర్ (ఎంకేబీఏసీ) ప్రారంభించారు. ఆర్బిటరేషన్ అధ్యయనాల కోసం ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ప్రారంభంలో ఎంకేబీఏసీ చైర్మన్‌గా పనిచేస్తున్న సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్ మాట్లాడుతూ.. మధ్యవర్తిత్వ రంగానికి మిలోన్ కె. బెనర్జీ గణనీయమైన కృషి చేశారన్నారు. ఆర్బిటరేషన్ విధానంలో లభించే పరిష్కారాలను, ఆర్బిట్రల్ చిన్నచిన్న లోపాలు చూపి, తిరిగి ఉన్నత న్యాయస్థానాలకు తీసుకుపోకూడదన్నారు.రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌషుమి భట్టాచార్య మాట్లాడుతూ.. తాను వ్యక్తిగత స్థాయిలో చూసిన మిలోన్ కె.బెనర్జీ నైపుణ్యాలు, సహకారాలను గుర్తుకు చేసుకొని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ శ్రీకృష్ణ దేవరావు, సీనియర్ న్యాయవాదులు రితిన్ రాయ్, గౌరవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంకేబీఏసీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్, వీసీ శ్రీకృష్ణ దేవరావు ప్రభృతులు

డ్రైనేజీ నీరు చెరువులో కలువకుండా చర్యలు తీసుకోవాలి

సీడీఎంపీ,కమిషనర్ లకు ఫిర్యాదు

పోచారం,ఫిబ్రవరి15: పోచారం మున్సిపాలిటీ పోచారంలోని పెరుమళ్ళ చెరువు నీటిలో డ్రైనేజీ నీరు కలువకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పోచారం నివాసి, కాంగ్రెస్ నాయకుడు మెట్టు నర్సింహారెడ్డి అధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ఉన్న దాదాపు 50 బహుల అంతస్తుల పీజీ హాస్టళ్ల భవనాల నుంచి డ్రైనేజీ నీరు వచ్చి ఇక్కడి చెరువు నీటిలో కలువడంతో చెరువు నీరు పూర్తిగా కలుషితమైపోతుందని సీడీఎంఏ, పోచారం మున్సిపాలిటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. డ్రైనేజీనీరు చెరువులో కలువడంతో చెరువులోని చేపలు మరణించి,ఇక్కడి మత్స్యకారులు ఉపాధి కోల్పోతున్నారని అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. మరో వైపు పక్కనే ఉన్న స్పటిక లింగేశ్వర స్వామి ఆలయాన్ని శుద్ధి చేసిన నీరుకూడా ఈ చెరువులో కలువడంతో ఈ చెరువు నీటిని భక్తులు పవిత్రంగా భావిస్తారు. అలాంటి చెరువు నీటిలో డ్రైనేజీ నీరు కలువడంతో భక్తులు ఆవేదనకు గురవుతున్నారని నర్సింహారెడ్డి పేర్కొన్నారు. డ్రైనేజీ నీటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టి భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని ఆయన కోరారు.

వృక్షార్చన పోస్టర్ రిలీజ్ చేసిన ఎమ్మెల్యే

తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సంతోశ్‌రావు ఆదేశాల మేరకు వృక్షార్చనలో భాగంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గంధం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోస్టర్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, గౌతమ్‌ప్రసాద్ పవన్, ప్రవీణ్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు. – రామంతాపూర్, ఫిబ్రవరి 15

మల్కాజిగిరిలో మహిళ అదృశ్యం

మేనేజర్ త్రిసిల్లా

మల్కాజిగిరి ఫిబ్రవరి 15: అపార్ట్‌మెంట్ మేనేజర్ అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. వాణినగర్‌లోని శ్రీసాయి నిలయం టవర్స్ అపార్ట్‌మెంట్ మేనేజర్‌గా త్రిసిల్ల (67) పనిచేస్తున్నది. గత డిసెంబర్ నెలలో అపార్ట్‌మెంట్ అకౌంట్స్ పరిశీలించగా.. అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. అదే అపార్ట్‌మెంట్లోని కొందరి వద్ద లోన్లు కూడా తీసుకున్నారు. ఇదే విషయాన్ని అపార్ట్‌మెంట్ వారు తరచుగా మేనేజర్ త్రిసిల్లాతో ప్రశ్నించడంతో ఆందోళన చెందింది. శుక్రవారం కుటుంబ సభ్యులు పనులకు వెళ్లిన తర్వాత సిరిసిల్ల ఎవరికి చెప్పకుండా వెళ్లింది. ఆమె కోసం కుటుంబ సభ్యులు అంతట వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో కుమారుడు పేర్మాండస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 15: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి వాగులో పడి మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం వెలుగు చూసింది. ఘట్‌కేసర్ ఇన్స్పెక్టర్ పరశురాం తెలిపిన ప్రకారం.. ఘట్‌కేసర్ పట్టణం గుంటిగూడెం సమీపంలోని ఎరిమల్లె వాగులో గుర్తుతెలియని శవం నీటిపై తేలి ఉన్నట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడు(40–45)మూడు రోజుల కిందట మృతి చెంది ఉండవచ్చని, శవం పూర్తిగా కూలిపోయి ఉన్నట్లు తెలిపారు. మృతుడి శరీరంపై తెలుపు రంగు బనియన్ ఉన్నట్లు తెలిపారు. మృతుడు ప్రమాదవశాత్తు నీటిలో పడ్డాడా? లేక ఎవరైనా హత్య చేసి పడవేసి ఉంటారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. వివరాలకు ఘట్‌కేసర్ పోలీసులను సంప్రదించాలని కోరారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వినతి

ఘట్‌కేసర్ పట్టణంలోని శిథిలావస్థలోకి చేరుకున్న గురుకుల్ విద్యాసంస్థకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, మల్కాజి గిరి ఎంపీ ఈటెల రాజేందర్ లకు ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బుసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు శనివారం వినతిపత్రం అందజేశారు. విద్యాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి పూర్వ వైభవం తీసుకువచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యే ఎంపీలను కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కంది ప్రేమ్ కుమార్, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, బసవరాజ్ గౌడ్, బచ్చు నాగేష్, సారా శ్రీనివాస్ గౌడ్, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు. – ఘట్ కేసర్, ఫిబ్రవరి 15

కీసరగుట్టలో బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

కీసరగుట్టలో మహాశివరాత్రికి సంబంధించి చర్చిస్తున్న ఆర్టీసీ అధికారులు

కీసర, ఫిబ్రవరి 15: కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 24 నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే ఈ జాతర బ్రహ్మోత్సవాలకు సంబంధించి అటు ప్రభుత్వం, దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో కీసరగుట్టలో జాతర ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఈ జాతరకు సంబంధించి జిల్లా కలెక్టర్ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇప్పటికి రెండు మార్లు జిల్లాలోని వివిధ శాఖల అధికారుతో జాతర కోఆర్డినేషన్ సమావేశాలను నిర్వహించారు.

స్పెషల్ బస్సులు నడుపుతాం : ఆర్ఎం

కీసరగుట్టకు జాతర పేరిట స్పెషల్ ఆర్టీసీ బస్సులను నడుపుతామని సికింద్రాబాద్ ఆర్ఎం రాజశేఖర్ తెలిపారు. శనివారం ఆర్టీసీకి సంబంధించి సికింద్రాబాద్ ఆర్ఎం రాజశేఖర్, డీప్యూటీ ఆర్ఎం శ్రీనివాస్, డివిజనల్ ఆర్ఎం భీమ్‌రెడ్డి, కుషాయిగూడ డీపో మేనేజర్ మహేశ్, కంటోన్మెంట్, హకీంపేట్, ఉప్పల్, చెనిగిచెర్లలకు చెందిన డీపో మేనేజర్లు కీసర గుట్టకు విచ్చేసి మహాశివరాత్రికి సంబంధించి ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించి జాతర ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ఎం రాజశేఖర్ మాట్లాడుతూ కీసరగుట్టలోని బస్టాండ్‌ను చక్కగా ముస్తాబు చేయాలని సూచించారు. 24నుంచి మార్చి 1వ తేదీ వరకు కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వరకు జాతర పేరిట స్పెషల్ జాతర బస్సులను నడిపిస్తారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు

రామంతాపూర్, ఫిబ్రవరి 15: షాపుల ముందు, రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తెలిపారు. శనివారం రామంతాపూర్‌లోని పలు ప్రాంతాల్లో షాపుల ముందు. వైన్స్ ముందు చెత్త ఉండటంతో సిబ్బంది వాటిని తొలగించారు. కేసీ ఆర్‌నగర్ రోడ్డులో శ్రీకనకదుర్గ వైన్స్ ముందు చెత్తాచెదారం, ప్లాస్టిక్ గ్లాసులు ఉండటంతో మున్సిపల్ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటేషన్ అధికారులు వైన్ షాపును సీజ్ చేశారు. షాప్‌కు రూ.10000 జరిమానా విధించారు. డీసీ ఆంజనేయులు మాట్లాడుతూ.. వైన్స్ యజమానులు, షాపులో యజమానులు తమ షాపుల ముందు షాపులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉప్పల్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పన్నులు చెల్లించకుంటే చర్యలు

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 15: పన్నులు చెల్లించని పక్షంలో చర్యలు తీసుకుంటామని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి హెచ్చరించారు. మున్సిపల్ పరిధి కుందన్‌పల్లిలోని ప్రభ, ఐశ్వర్యలకు చెందిన కమర్షియల్ పన్ను బకాయిలు చెల్లించని కారణంగా సంస్థలకు శనివారం మున్సిపల్ అధికారులు సీల్ వేశారు. ఆమె మాట్లాడుతూ.. ఇంటి యజమానులు తప్పని సరిగా ఇంటి పన్నులు చెల్లించాలని, లేని పక్షంలో సీల్ వేయడంతో పాటు తగిన చర్యలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ఎ.వెంకటేశం, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

టెక్నిక్ ఫెస్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఐబీఎం ప్రాజెక్టు మేనేజర్ సుకన్తో మహంతి, కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి తదితరులు

మేడ్చల్, ఫిబ్రవరి 15:విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ఐబీఎం, డెలివరీ ప్రాజెక్ట్ మేనేజర్ సుకన్తో మహంతి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో స్పెక్ ఫెస్టాను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, ప్రతి విద్యార్థి ఆంత్రప్రెన్యూర్‌గా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న టెక్నికల్ నైపుణ్యాలతో అద్భుతాలను సృష్టించవచ్చన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, ఐఓటీ, బ్లాక్ చైన్, డేటా సైన్స్‌పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీలత మాట్లాడుతూ.. విద్యార్థుల ఆలోచనలకు కార్య రూపం దాల్చడానికి ఇది చక్కటి వేదిక అని, టెక్నికల్ ఫెస్ట్ ల ద్వారా తమలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి, ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి గారు, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అ